తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, మే 21, 2025 | సంపుటి-1 సంచిక-160 పేజీలు- 10

The Largest Readers Local Digital Daily



# కంఠారెడ్డి @ జనతా గ్యారేజ్!

## పేదల పెన్నిధిగా తిరుపతిరెడ్డి

3,4లో

- ఆపద వచ్చిందంటే వాలిపోయే నేత
- అటు పార్టీలో.. ఇటు సామాజిక సేవలో దూసుకుపోతున్న నాయకుడు
- మెదక్ నియోజకవర్గంలో గట్టిపట్టు సాధిస్తున్న లీడర్
- బీఆర్ఎస్‌కు పెద్దదిక్కుగా మారిన తిరుపతిరెడ్డి



మెదక్ నియోజకవర్గంలో ఆ పార్టీ, ఈ పార్టీ అని తేడా లేదు.. అధికారపక్షమా.. ప్రతిపక్షమా.. అనే తేడా లేదు. అక్కడ అందరికి ఏదో ఒక సహాయం అందుతుంది. వెళ్లిన ప్రతివారికి ఆత్మీయ పలకరింపు, తోచిన సహాయం అందించడం అక్కడ ప్రత్యేకత..అక్కడికి వెళ్లే వారు అధిక పార్టీనా, ప్రతి పక్ష పార్టీనా, లేక యువజన సంఘమా.. కుల సంఘమా..సాధారణ పౌరుడా అనే తేడా ఉండదు.. ఎవరికైన ఒకేరకమైన గౌరవం దక్కుతుంది.. అందుకే కొంత మంది నాయకులు బహిరంగంగా వెళ్తున్నారు.. మరికొందరు రహస్యంగా వెళ్తున్నారు.. వెళ్లినవారికి ఏదో ఒక సహాయం అందటంతో ఈరోజు నియోజకవర్గంలో ఏ పార్టీ నాయకుడి నోట్లో విన్నా అయన పేరే వినబడుతుంది.. అయన పేరే కంఠారెడ్డి తిరుపతి రెడ్డి... గత 15 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గర్తింపు తెచ్చుకున్నారు.. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దాదాపు ఖరారయ్యాక చివరి నిమిషంలో టికెట్ రాకపోవడంతో నిరాశతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ పార్టీలో చేరిన అనతికాలంలోనే అక్కడ కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు, నేడు ఏకంగా ఆ పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగారు..రాజకీయంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను మాత్రం ఆపలేదు.. పైపెచ్చు ఇప్పుడు ఇంకా వేగం పెంచారు.. దాంతో నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుంటున్నారు... దాంతో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తన ఇంటికి క్యూ కడుతున్నారు...

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)




2

# వందేమాతరం పాడాల్సిందే

## అందరూ దేశ భక్తి కలిగి ఉండాలి

- మన ఇళ్లలో కిరాయికుంటున్న వారి పట్ల జాగ్రత్త వహించాలి
- సింధు జలాలను ఆపేస్తే పాకిస్తాన్ రక్తంతో నిండుతుంది
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

భారతదేశం గడ్డ మీద పుట్టిన ప్రతి ఒక్కరికి దేశాన్ని రక్షించుకునే భాధ్యత ఉందని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. మంగళవారం మెదక్ పట్టణ కేంద్రంలో పహల్గంలో హిందువుల పై జరిగిన దాడి ఘటనలో పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ తో త్రివిధ దళాలు అమరులైన వీర జవాన్లకు నివాళిగా తిరంగా ర్యాలీ పట్టణంలోని గుల్షన్ క్లబ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు త్రివర్ణ యాత్ర నిర్వహించారు.

మెదక్ టౌన్ (సిరి న్యూస్)

### జహీరాబాద్‌లో సీఎం పర్యటన

# చరిత్రాత్మకం కావాలి

- సీఎం పర్యటనతో అభివృద్ధిలో జిల్లా రూపురేఖలు మారాలి
- ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలి
- మంత్రి దామోదర రాజనర్సింహ

7





### పశువుల రవాణాను

# అరికట్టాలి

- జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు
- వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి
- రూల్స్ బ్రేక్ చేస్తే చర్యలు తప్పవు
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

7



2

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

- సంవిధాన్ బచావో – ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం కడదాం
- రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- కౌడిపల్లిలో సంవిధాన్ భారీ ర్యాలీ
- హాజరైన ఊట్ల వర ప్రసాద్, ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్ సుహాసిని రెడ్డి

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు కౌడిపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ గత ఎన్నికల పరిశీలకులు వరప్రసాద్ ,నర్సాపూర్ తాలూకా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ర్యాలీలో పాల్గొన్నారు. - కౌడిపల్లి, (సిరి న్యూస్)

# వందేమాతరం పాడాల్సిందే

## ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలి

- మన ఇళ్లల్లో కిరాయికుంటున్న వారి పట్ల జాగ్రత్త వహించాలి
- సింధు జలాలను ఆపేస్తే పాకిస్తాన్ రక్తంతో నిండుతుంది
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



**మెదక్ టౌన్ మే 20 (సిరి న్యూస్):** భారతదేశం గడ్డ మీద పుట్టిన ప్రతి ఒక్కరికి దేశాన్ని రక్షించుకునే భాధ్యత ఉందని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. మంగళవారం మెదక్ పట్టణ కేంద్రంలో పహల్గంలో హిందువుల పై జరిగిన దాడి ఘటనలో పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ తో త్రివిధ దళాలు అమరులైన వీర జవాన్లకు నివాళీ గా తిరంగా ర్యాలీ పట్టణంలోని గుల్షన్ క్లబ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు త్రివర్ణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం మీద డ్రోన్లతో దాడి చేసి భారతదేశాన్ని ధ్వంసం చేయాలనుకుంటే పాకిస్థాన్ సైన్యాన్ని భారతదేశ సైన్యం అక్కడికక్కడే కూల్చేసిందన్నరు. భారతదేశ స్వయం సమృద్ధి చెందాలని గుండుసూది నుంచి ఫిరంగి దాకా ప్రతిదీ భారతదేశంలోనే తయారు కావాలని మేకింగ్ ఇండియా అనే కార్యక్రమంతో తీసు కొని అన్ని తయారు చేసుకుందామని అలాగే సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకుందామన్నారు. మన భాగ్యనగరంలో తయారు చేసినటువంటి క్షిపణుల తో పాకిస్తాన్ మీద దాడి చేయడం జరిగిందని దీంతో పాకిస్థాన్ సైన్యాన్ని వెనక్కి తరిమికొట్టామన్నారు. చైనాలో తయారైన డ్రోన్లను ఎక్కడెక్కడ పోల్చివేసిందన్నారు. భారతదేశంలో ఏం జరిగిందో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి ప్రపంచం ఎంతో ప్రయత్నం చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు మన సైనికులకు సంఘీభావం గా ఇక్కడ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. సైనికులందరికీ 140కోట్ల భారతీయులు అండగా ఉండాలని, అవసరమైతే ప్రతి ఒక్కరూ సైనికులై నిలబడాలని సూచించారు. మన చుట్టు పక్కలనే ఉంటూ మనలో కలిసిపోయి ముష్కరులు పాకిస్తానీ టెర్రరిస్టులు మన దగ్గర ఆధార్ కార్డు తీసుకొని మన ఇళ్లలో కిరాయికుంటూ మన దగ్గర బాంబులు పేల్చే అవకాశం ఉందని అలాంటివారి పట్ల జాగ్రత్త వహించాలన్నారు. భారతీయుల కోరిక ఇంకొకటి మిగిలిపోయిందని పాక్ ఆక్రమిత కాశ్మీర్ కూడా సొంతం చేసుకోవాలని అది మోడీ నాయకత్వంలోనే సాధ్యమవుతుందని తెలిపారు. లిఫ్ట్ మెకానిక్ పనిచేస్తూ మన భాగ్యనగరంలో బాంబులు పేల్చే ప్రయత్నం చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారతదేశ సింధు జలాలు ఆపేస్తే, పాకిస్తాన్ రక్తంతో నిండుతుంద అన్నారు. మన ప్రక్కన ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వారిపట్ల జా గ్రత్త వహించి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ గడ్డ మీద పుట్టి ఈ గడ్డ సొమ్ము తింటున్న ప్రతి ఒక్కరికి ఈ దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ దేశంలో ఉండాలంటే వందేమాతరం అనాల్సిందేనని అన్నారు. దేశానికి ఆపద వస్తే టెర్రరిస్టుల అంతు చూసేందుకు 141 కోట్ల ప్రజలు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో మన సైనిక సత్తా యావత్ ప్రపంచానికి తెలిసిందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వానికి భారత సైన్యానికి సంఘీభావంగా దేశ వ్యాప్తంగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్, మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మురళి యాదవ్, పంజా విజయ్, వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ వ్యాపార సంఘాలు వివిధ కుల సంఘాలు మొదలైన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత



- సంవిధాన్ బచావో – ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం కడదాం
- రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- కౌడిపల్లిలో సంవిధాన్ భారీ ర్యాలీ
- హాజరైన ఊట్ల వర ప్రసాద్, ఆవుల రాజిరెడ్డి ,ఆంజనేయులు గౌడ్ సుహాసిని రెడ్డి



**కౌడిపల్లి, మే 21 (సిరి న్యూస్):** ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు కౌడిపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా , సంస్థ గత ఎన్నికల పరిశీలకులు వరప్రసాద్ ,నర్సాపూర్ తాలూకా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. అతిథులను గ్రామ శివారు శ్రీ అభయ రామాలయం నుండి మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి , మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ .మండల ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు కార్యకర్తలు నాయకులు జై భీమ్ జై జై భీమ్, సంవిధాన్ బచావో అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనడమే మన బాధ్యత. ప్రతి పౌరుడూ రాజ్యాంగ విలువలను గౌరవించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించే దిశగా అడుగులు వేయాలన్నారు. అనంతరం మండల అధ్యక్ష ,గ్రామ అధ్యక్షుల నామినేషన్ పట్టాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చిన్నం రెడ్డి, ,మండల ఉపాధ్యక్షులు రఘు , ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ సింగ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు,శ్రీనివాస్ గౌడ్, డొంతుల దుర్గయ్య, నాయకులు పాషా, చంద్రం దుర్గ గౌడ్ , మటూరి శాకయ్య, పాం శేఖర్ ,ప్రభాకర్ చారి, కోర్ర శ్రీను నాయక్,శంకర్ నాయక్, వెంకటేశం,పోచయ్య, మల్లేష్,పోచ గౌడ్,రమేష్ ,నరహరి,కాయిత లక్ష్మణ్, గుప్తా ,లక్ష్మణ్ ,మల్లేశం,పుండరీకం,పాండు ,వెంకటేశం,గోయినిపల్లి రాజు, మక్బూల్ ,పర్వతాలు ,సాయిలు , సత్యగౌడ్,రవి,ప్రకాష్, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.





మెదక్ నియోజకవర్గంలో ఆ పార్టీ, ఈ పార్టీ అని తేడా లేదు..అధికారపక్షమా..ప్రతిపక్షమా..అనే తేడా లేదు. అక్కడ అందరికి ఏదో ఒక సహాయం అందుతుంది. వెళ్లిన ప్రతివారికి ఆత్మీయ పలకరింపు, తోచిన సహాయం అందించడం అక్కడ ప్రత్యేకత..అక్కడికి వెళ్లే వారు అధిక పార్టీనా, ప్రతి పక్ష పార్టీనా, లేక యువజన సంఘమా..కుల సంఘమా..సాధారణ పౌరుడా అనే తేడా ఉండదు.. ఎవరికైన ఒకేరకమైన గౌరవం దక్కుతుంది.. అందుకే కొంత మంది నాయకులు బహిరంగంగా వెళ్తున్నారు.. మరికొందరు రహస్యంగా వెళ్తున్నారు.. వెళ్లినవారికి ఏదో ఒక సహాయం అందటంతో ఈరోజు నియోజకవర్గంలో ఏ పార్టీ నాయకుడి నోట్లో విన్నా అయన పేరే వినబడుతుంది.. అయన పేరే కంఠారెడ్డి తిరుపతిరెడ్డి... గత 15 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గర్తింపు తెచ్చుకున్నారు.. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దాదాపు ఖరారయ్యాక చివరి నిమిషంలో టికెట్ రాకపోవడంతో నిరాశతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ పార్టీలో చేరిన అనతికాలంలోనే అక్కడ కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు, నేడు ఏకంగా ఆ పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగారు..రాజకీయంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను మాత్రం ఆపలేదు.. పైపెచ్చు ఇప్పుడు ఇంకా వేగం పెంచారు.. దాంతో నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుంటున్నారు...దాంతో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తన ఇంటికి క్యూ కడుతున్నారు...

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# కంఠారెడ్డి @ జనతా గ్యారేజ్!

## పేదల పెన్నిధిగా తిరుపతిరెడ్డి

- ఆపద వచ్చిందంటే వాలిపోయే నేత
- అటు పార్టీలో..ఇటు సామాజిక సేవలో దూసుకుపోతున్న నాయకుడు
- మెదక్ నియోజకవర్గంలో గట్టిపట్టు సాధిస్తున్న లీడర్
- బీఆర్ఎస్‌కు పెద్దదిక్కుగా మారిన తిరుపతిరెడ్డి



## కాంగ్రెస్ గూటి నుంచి బీఆర్ఎస్‌లోకి

మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉండేది. గత పదేళ్ళ క్రితం బీఆర్ఎస్ అధికారంలో ఉండడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా కంఠారెడ్డి నిలిచారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగి విస్తృతస్థాయిలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. దశాబ్దం పాటు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న సమయంలోనే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెదక్ అసెంబ్లీ సీటును తనకు కేటాయించక పోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. మైనంపల్లి హన్మంతరావు హస్తం గూటికి చేరటంతో మెదక్ కాంగ్రెస్‌లో కల్లోలం మొదలైంది. మెదక్ సీటు మైనంపల్లి కుమారుడు రోహిత్ రావుకు ఇవ్వనున్నారనే సమాచారంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. గత పదేళ్లుగా పార్టీ పటిష్టతకు కష్టపడి పని చేస్తున్న తన లాంటి కార్యకర్తలకు కాంగ్రెస్‌లో స్థానం లేదనే విషయం, ఇటీవల కాలంలో పార్టీలో వరుసగా జరుగుతున్న పరిణామాలు చూస్తే ఎవరికైనా అర్థమవుతుందని అప్పట్లో తిరుపతి రెడ్డి లేఖలో వెల్లడించారు. కాంగ్రెస్ కోసం చేసిన సేవలు, పార్టీ బలోపేతానికి చేసిన త్యాగాలు, పడిన కష్టాలు గుర్తించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్‌కు మరింత బలం చేకూరినట్లయింది. అయితే నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపొందడం కొంత నిరాశకు గురి చేసినా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి గురి చేస్తున్నారు.

## ఉద్యమకారుడి కుటుంబానికి అండగా..

నిజంపేట మండలానికి చెందిన తెలంగాణ రాష్ట సాధన ఉద్యమకారుడు మహ్మద్ ముస్తఫా కొద్ది రోజులుగా అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించి వారి కూతురి పేరున రూ.25000 ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తా అని వాగ్దానం ఇవ్వడం జరిగింది. వారు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళవారం వారి కుటుంబ సభ్యుల మధ్య రూ.25000/-ఫిక్స్డ్ డిపాజిట్ పత్రాన్నిఅందించడం జరిగింది. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడుని కోల్పోవడం చాలా బాధాకరమని, వారి మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. వారికి పార్టీ పరంగా వ్యక్తిగతంగా నిజాంపేట మండల బీఆర్ఎస్ పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది.

## అందరివాడు కంఠారెడ్డి...

మెదక్ నియోజకవర్గంలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పేరు తెలియనివారు లేరు...రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా సామాజిక సేవాతత్పరుడిగా ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. దశాబ్దాలుగా రాజకీయంలో గుర్తింపు పొందిన కంఠారెడ్డి రాజకీయాలకు అతీతంగా కూడా నియోజకవర్గంలో పేరొందారు. ఆపదలో ఎవరున్నా నేనున్నానంటూ వారి ఇంటి గుమ్మం వద్ద వాలిపోతారు. ఏ కుటుంబంలోనైనా ఎవరైనా చనిపోతే తనవంతు సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని దహన సంస్కారాలకు అందించడం ఆయనకు పరిపాటి. ఇలా నియోజకవర్గంలో వందలాది మందికి సహాయం అందించారు. అంతేగాకుండా విద్య, క్రీడల్లో రాణించే వారికి ఆపన్నహస్తం అందిస్తున్నారు. నిత్యం బాధితులతో ఆయన ఇంటిముందు బారులు తీరుతారు. తన పేరుమీద ఉన్న యువసేన కార్యకర్తలు ఏ గ్రామంలోనైనా ఇబ్బందులకు గురవుతున్నా వెంటనే ఆర్థిక సహాయం అందించడం వారివంతు. రాజకీయంగానే కాకుండా సామాజిక సేవలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఎంతో పేరు సంపాదించారు.







# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సంగారెడ్డి, మే 20 (సిరి న్యూస్) :** సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలిశారు. పెండింగ్ లో ఉన్న పనులపై ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసి ప్రజలకు వినియోగం లోకి తీసుకురావాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వివరించారు. పనులు పెండింగ్ లో ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులు నిలిచి పోవడంలో పలు చోట్ల పిచ్చి మొక్కలతో నిండిపోతున్నాయి. అట్టివాటిపై వీలైంత త్వరగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో సిద్ధాపూర్, కందిలో అసంపూర్తిగా ఉన్నమైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు కంది రూ.5 కోట్లు సిద్ధాపూర్ రూ. 4 కోట్లు పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించినట్లయితే నెల రోజుల లోపే మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను వినియోగం లోకి తీసుకొచ్చే అవకాశం ఉందని సూచించారు. సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో పెండింగ్ లో వెజ్ అండ్ నాన్ వెజ్ బిల్డింగ్ పనులు పూర్తి చేయా లి. సంగారెడ్డి, సదాశివపేట, ఆరుట్ల, పెద్దాపూర్ లో సబ్ స్టేషన్ టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలి. సదాశివపేట మండల ఎంపీపీ బిల్డింగ్ నిర్మాణానికి రూ.85 లక్షల నిధులు మంజూరు చేయాలి. మినీ హజ్ హౌస్ నిర్మాణానికి రూ.2 కోట్లు అదనముగా మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని కోరారు. సంగారెడ్డి లో డంపింగ్ యార్డ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు.



# లిక్కర్ లారీ బోల్తా.. డ్రైవర్ మృతి..

**హత్నూర, మే 20 (సిరి న్యూస్) :** హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చందాపూర్ గ్రామ పరిధిలో అదుపుతప్పి లిక్కర్ బీరు) తరలిస్తున్న లారీ బోల్తా పడింది డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు క్లీనర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు . స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా, ఔరాత్ తాలూకా , చింతకి గ్రామానికి చెందిన ప్రవీణ్ 23 తండ్రి దేవి దాస్ , ఎస్ టి (లంబాడా) తల్లి అనుషబాయి పిర్యాదు ఏమనగా తన కొడుకు గత 2 సవస్సరాలనుండి లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడని,షేక్ ఇస్మాయిల్ ,సంగారెడ్డి శ్రీరామ్ నగర్ కాలనీ యజమాని వద్ద డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. నిన్న సాయంత్రం ఎ పి 22 టి ఎ 1989 నెంబరు గల లారిలో లిక్కర్ (బీరు )సరుకు లోడు వేసుకొని క్లీనర్ ముజమిల్ తో కలిసి ఫసల్ వాది డాబా లో భోజనం చేసి సంగారెడ్డి జిల్లా శివంపేట్ మండలం నుండి కరీంనగర్ వెళ్ళుచుండగా మార్గ మధ్యలో తేది: 19.05.2025 రాత్రి అందాజ 11.30 గం.ల సమయంలో హత్నూర మండలం చందాపూర్ గ్రామ పరిధిలో గల ఓ కాల్వెంట్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్నపుడు డ్రైవర్ ప్రవీణ్ తప్పించబోయి అదుపుతప్పి కాల్వకు ఢీ కొట్టగా లోడుతో ఉన్న లారీ రోడ్డుకు పక్కన బోల్తా పడింది. డ్రైవర్ ప్రవీణ్ కియాబిన్ లో ఇరుక్కుపోయి తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. క్లీనర్ ముజామిల్ ప్రమాదం తో బయట పడ్డాడు . మృతుని తల్లి అనుషబాయి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు .

## ప్రైవేట్ స్కూల్ ఫీజుల

# దోపిడీ అరికట్టాలి

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్**




**సంగారెడ్డి, మే 20 (సిరి న్యూస్) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ తో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ పాఠశాలలు అక్రమంగా ఫీజుల దోపిడీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ పాఠశాలను నిషేధిస్తామని గొప్పలు కనీసం రాష్ట్ర లో పుట్టగొడుగుల్లా అనుమతి లేకుండా సి బి ఎస్ సి కరిక్యులమ్,ఈ టెక్నో, ఒలంపియాడ్ పేరుతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్న జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రవేట్ పాఠశాలలో పుస్తకాలు, షూస్, బెల్ట్స్ మా పాఠశాలలో కొనాలి అని తల్లిదండ్రులను ఇబ్బందులు చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలి. ఎస్ సి.ఎస్.టి.బీసీ.బడుగు బలహీన వర్గాలు విద్యార్థులకు 25 శాతం విద్యార్థులకు ఉచిత విద్య అందించాలి.ట్రాస్మా నాయకులు అందించడం కుదరదు అని అనడం సరికాదు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల దోపిడీ అరికట్టాలి ఫిజుల నియంత్రణ చట్టం అమలు చేయకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శి. మ హేష్. రాజేష్. జిల్లా. సహాయ కార్యదర్శి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు సన్మానం

**చౌటకూర్, మే 20 (సిరి న్యూస్) :** చౌటకూర్ మండల కేంద్రానికి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ అనుదీప్ ను మంగళవారం రోజున మండల కార్యాలయంలో చౌటకూర్ రేషన్ డీలర్ సంఘం ఆధ్వర్యంలో తాసిల్దారును శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో చౌటకూర్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు ఉప్పరి దేవదాస్, సుభాష్, భాస్కర్ రెడ్డి శంకర్ ప్రసాద్ నారాయణ రెడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో ఆరోగ్య మిత్రుల నిరసన

**సంగారెడ్డి, మే 20 (సిరి న్యూస్) :** ఆరోగ్య మిత్రలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఆరోగ్య మిత్రాలు సమ్మె చేయడం జరిగింది. సమ్మె సమయంలో, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరోగ్య మిత్రాలకు డాటా ఎంట్రీ ఆఫీసర్ క్యాడర్ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇదే విషయమై ఉన్నతాధికారులకు తక్షణమే ఆరోగ్య మిత్రాల సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ అధికారులు కాలయాపన చేస్తున్నారు. కాబట్టి రాష్ట్రంలోని ఆరోగ్య మిత్రాలందరూ మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని మా యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరుచున్నాము. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆరోగ్యమి త్రాలందరూ మరోసారి తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్లాలని ఆలోచనలో ఉన్నారు, సురేష్ అధ్యక్షులు తెలిపారు.





# ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు

**చౌటకూర్, మే 20(సిరి న్యూస్ ) :** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని తాడుదాన్ పల్లి లో నల్ల పోచమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మూడు రోజుల పాటు శాస్త్రోకంగా పూజా కార్యక్రమాలు మంగళవారం తో ముగిశాయి మంగళవారం రోజున మహిళలు పెద్ద ఎత్తున ఘనంగా బోనాలు డబ్బు చప్పుల మధ్య ఊరేగింపుగా నల్ల పోచమ్మ ఆల యానికి చేరుకున్నారు అనంతరం అమ్మవారికి పసుపు కుంకుమ నైవేద్యం సమర్పించారు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు గ్రామం క్షేమంగా ఉండాలని విస్తారంగా వర్షాలు కురవాలని మమ్ములను చల్లగా దీవించమ్మ తల్లి అంటూ వేడుకున్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

- త్రిష దామోదర



**చౌటకూర్ మే 20(సిరి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని ఉప్పరిగూడెం చెందిన కాంగ్రెస్ కార్యకర్త వడ్ల ఆంజనేయులు సోమవారం అకస్మాత్తుగా మరణించగా ఇట్టి విషయం తెలుసుకున్న అందోల్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తనయురాలు త్రిష దామోదర వారి కుటుంబానికి చారవాణిలో కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చి అన్ని విధాల అండగా ఉంటానని ఆధర్య పడొద్దు నేను న్నానంటూ భరోసా ఇచ్చారు అనంతరం త్రిష దామోదర ఆదేశానుసారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ని చౌటకూర్ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ మంగళవారం వారి గ్రామానికి వెళ్లి పదివేల రూపాయలు అందజేశారు కార్యక్రమంలో రామా గౌడ్, ఈశ్వర్ గౌడ్ శివ కుమార్ మహేందర్ రెడ్డి రమేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు చేయూత



**శివంపేట్ మే 20 (సిరి న్యూస్ ) :** శివంపేట మండల్ పిల్లుట్ల గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆట నిర్వహించడం జరిగింది భజన మండలి భక్తులకు ఆ యొక్క ఆటకు తన వంతు సహాయంగా బండారి గంగాధర్ బండారి క్రాంతి యొక్క చేతుల మీదుగా బి జి ఆర్ టీమ్ ఆధ్వర్యంలో 5011 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఇలాంటి ఎల్లమ్మ ఆట నృత్యానికి సహాయం చేయడం ఆనందకరమైన విషయంగా భావించడం జరిగింది. సహాయాన్ని అందజేసినందుకు భజన మండలి తరపున వారి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజిఆర్ అద్యక్షులు కుమ్మరి నాగరాజు గారు. పిల్లి కృష్ణ . పిల్లి నరసింహులు కొత్తపల్లి నాగరాజు పంతులు బాలేష్ రంగప్ప బాలరాజు గుల్లయ్య గారి కార్తీక్ పిల్లి హరీష్ బబ్బురి రాము.తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



# బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి మహాపూజలు

**శివ్వంపేట మే 20 (సిరి న్యూస్)** దేశంలోనే ఎక్కడ లేని విదంగా ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమై, ప్రతి నిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్శి శాస్త్రులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి రుద్ర యామల బగలా అష్టోత్తర నామార్చనలతో హరిద్రార్చన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగించే బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి భక్తులకు కొడకంచి సుదర్శన్ గౌడ్ పులిహోర ప్రసాదం అందజేయడం జరిగినది



# వివాహిత మహిళా మృతదేహం లభ్యం

**చిన్నశంకరంపేట మే 21(సిరి న్యూస్):** చిన్నశంకరంపేట మండలం సూరారం అడవి ప్రాంతంలో మంగళవారం మహిళా మృతదేహం లభించిందని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు గత మార్చి నెలలో నిజాంపేట మండలం చెందిన వజ్జా బాల మల్లవ్వ(54). చిన్న శంకరంపేట మండలం బాగిర్తిపల్లి గ్రామంలో మార్చి నెలలో బీరప్ప జాతరకు వచ్చి తప్పిపోయారు. వారి కుటుంబ సభ్యులు చిన్న శంకరంపేటలో 13-3-2025 రోజున దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు కింద 14-3-2025 నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు.

# బోనమెత్తిన మాజీ ఎమ్మెల్యే

**చిన్న శంకరంపేట్ మే 21(సిరి న్యూస్):** మండలంలోని అంబాజీపేట గ్రామంలో శ్రీ రేణుక మాత ఎల్లమ్మ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఈరోజు మెదక్ మాజీ ఎమ్మెల్యే మెదక్ జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి బోనం ఎత్తుకొని ఊరేగింపుగా ఎల్లమ్మ దేవాలయం వద్దకు వెళ్లి దేవాలయంలో దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, మాజీ రైతుబంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి యాదవ్, మండల నాయకులు బందెల ప్రభాకర్ పడాల శ్రీనివాస్ యేమ చంద్రం, రవీందర్ రెడ్డి బాగా రెడ్డి లాలూ నాయక్ నవీన్ గౌడ్, చంద్ర గౌడ్, నారా గౌడ్, మోహన్, ఇమ్మడి నరేష్, పోతారాజు రాజు, బైండ్ల రాజ్ కుమార్, బైండ్ల సంతోష్, కార్తీక్ పాల్గొన్నారు.





# పశువుల రవాణాను అరికట్టాలి

- జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు
- వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి
- రూల్స్ బ్రేక్ చేస్తే చర్యలు తప్పవు
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్ధిపేట, సిరి న్యూస్ ః** పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దిపేట కమిషనర్ అనురాధ అన్నారు. నిరంతర పర్యవేక్షణలో ఉండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ సీజ్ చేస్తామన్నారు.

## జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ వివరాలు

- రంగదాంపల్లి ఎక్స్ రోడ్
- సిద్దిపేట రూరల్ పిఎస్ చౌరస్తా
- అనంతసాగర్
- అక్బర్ పేట ఎక్స్ రోడ్
- అనభేరి చెక్పోస్ట్ హుస్నాబాద్
- గుర్జకుంట క్రాస్ రోడ్
- వంటిమామిడి చౌరస్తా



# నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు

- పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ రూరల్, మే 20 (సిరి న్యూస్) :** మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో మంగళవారం రోజు నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా  బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం మాజీ సర్పంచ్ గట్టయ్య గ్రామ పెద్దలు మాజీ ఎమ్మెల్యే కి మెమొంటోను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సత్య గౌడ్,మాజీ సర్పంచ్ గట్టయ్య, నాయకులు కిష్టయ్య, గొల్ల. రాములు, అశోక్, ఇక్బాల్, వెంకటేశం, పెద్ద గంగయ్య, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంబిపూర్ మహేష్, మరియు మోహన్, లింగ రెడ్డి, కిష్టా గౌడ్ ఆర్కే శ్రీనివాస్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జహీరాబాద్‌లో సీఎం పర్యటన చరిత్రాత్మకం కావాలి

- సీఎం పర్యటనతో అభివృద్ధిలో జిల్లా రూపురేఖలు మారాలి
- ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలి
- మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, మే 20 (సిరి న్యూస్) :** జహీరాబాద్ లో ఈనెల 23వ తారీఖున ముఖ్యమంత్రి పర్యటనపై కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈ నెల 23వ తారీకున సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకం కావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సీఎం పర్యటన కోసం రూట్ మ్యాప్ ప్రణాళిక, సెక్యూరిటీ, బందోబస్తు, బారికేడ్లు , ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు,హెలిప్యాడ్ , హెల్త్ క్యాంప్ లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో బసవేశ్వర విగ్రహావిష్కరణ, కేంద్రీయ విద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం, మహిళా పెట్రోల్ బంకు, జిల్లా అభివృద్ధికి కావలసిన కొన్ని కార్యక్రమాలను శంకుస్థాపనలు చేసి, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల పై ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి సభ లో పాల్గొంటారని తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాకు రావడం చాలా సంతోషమని జిల్లా అభివృద్ధిలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసుకుందామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి ,ప్రజలందరికీ ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని పక్కా ప్రణాళికతో సీఎం పర్యటన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.